| 38. | Vartha, Hyderabad | 22 October 2009 |
|---|---|---|


హైదరాబాద్ వార్త



గురువారం 22, అక్టోబర్ 2009 20 పేజీలు


# పర్యావరణంపై చలనచిత్ర ప్రదర్శన

**ప్రభాతవార్త, సిటీబ్యూరో హైదరాబాద్, అక్టోబర్ 21:** పర్యావరణ, వన్యప్రాణి మహోత్సవాలలోభాగంగా కేంద్ర అటవీ, పర్యావరణశాఖ, సెంటర్ ఫర్ మీడియా స్టడీస్(సి.ఎం.ఎస్)తో కలసి 2009 సంవత్సరానికి గాను ఈనెల 27 నుంచి 31వ తేదీ వరకు 5వ సి.ఎం.ఎస్. వాతావరణ్ ఫిలిం ఫెస్టివల్‌ను న్యూఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో నిర్వహిస్తున్నారు. దీనిని ఇండియాస్ గ్రీస్ ఆస్కార్స్ పేరిట కూడా పిలుస్తున్నారు. ఈ చిత్రోత్సవాన్ని కేంద్ర క్యాబినెట్ మంత్రి ఫరూక్ అబ్దుల్లా ఈనెల 27న సాయంత్రం 6గంటలకు ప్రారంభిస్తారు. గెస్ట్‌ఆఫ్ ఆనర్‌గా నైనాలాల్ కిద్వాయ్, అన్నా హజారే, కేంద్ర సమాచార శాఖ డైరెక్టర్ సతీందర్‌బింద్రా, అమ్మృతారావులు హాజరవుతారు. 'హోం' అనే ఫ్రెంచ్ చిత్రాన్ని మొదటిరోజు ప్రదర్శిస్తారు. ఈ నాలుగురోజులు సెమినార్‌లు, వర్క్‌షాప్‌లు, గ్రూపు చర్చలు, ప్రదర్శనలు ఏర్పాటుచేస్తారు.

ఈ చలనచిత్రోత్సవానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 366 చిత్రాలు ప్రదర్శనకు నమోదుకాగా, ఇందులో మన దేశానికి సంబంధించి 20 రాష్ట్రాలకు చెందిన 276 చిత్రాలు 16 విభాగాల్లో ఎంపికయ్యాయి. అంతర్జాతీయ స్థాయిలో 23 దేశాల నుంచి 9 విభాగాల్లో 90 చిత్రాలు ఎంపికయ్యాయి. ఎంపిక అయిన చిత్రాల్లో 73 భారతీయ చిత్రాలు, 33 అంతర్జాతీయ చిత్రాలు ప్రతిష్టాత్మక సి.ఎం.ఎస్. వాతావరణ్‌అవార్డులకు ఎంపికయ్యాయి. ఈ ఎంపికకు 31 మంది జ్యూరీ సభ్యులు ఉండగా, ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్ అధ్యక్షులు మణి కొండ వేదకుమార్ ఆధ్వర్యంలో ఎంపిక జరిగింది. అవార్డుకు ఎంపికైన చిత్రాలకు 50 వేల రూపాయల నుంచి 1.50వేల రూపాయల వరకు నగదు బహుమతులను అందచేస్తున్నారు. మొత్తం 25 లక్షల రూపాయల నగదు బహుమతులను అందచేస్తున్నారు. ఈ సి.ఎం.ఎస్. వాతావరణ్ చిత్రోత్సవానికి దక్షణ భారత దేశానికి సంబంధించి ఇందిరాసంపత్ మేనేజర్-ఆపరేషన్‌గా, ఆర్.రవికుమార్ మీడియా కో-ఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్నారు. మన రాష్ట్రం నుంచి ప్రభుత్వ ప్రతినిధిగా అటవీశాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్(పర్యావరణం) శ్రీమతి రాజ్యలక్ష్మి హాజరవుతున్నారు. ఇక మన రాష్ట్రం నుంచి ఈ చలనచిత్ర ప్రదర్శనకు మూడు చిత్రాలు ఎంపికకాగా దక్షిణభారత దేశం నుంచి మొత్తం 9 చిత్రాలు ఎంపికయ్యాయి.